ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం లో ఇటీవల కాలంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని , ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని కోనసీమ రైల్వే సాధన సమితి జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ దష్టికి తీసుకు వచ్చింది. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ఎర్రవంతెన నల్ల వంతెన, ఈదరపల్లి వంతెన, వై జంక్షన్, గడియార స్థంభం హైస్కూల్ సెంటర్ ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని సోమవారం ఆయనకు అందజేశారు. ఈ వంతెనల సరసన రెండో వంతెనలను నిర్మాణం అవసరమని తెలియజేశారు. దీనికి ఎస్పి శ్రీధర్ సానుకూలంగా స్పందించారు. అమలాపురం లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. సిగ్నల్ లైట్స్ అవసరం గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఎస్ఎస్ కన్వీనర్ ఇఆర్. సుబ్రహ్మణ్యం,ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కల్వకొలను తాతాజీ, పోలిశెట్టి శివాజీ తదితరులు ఎస్పిని కలిశారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు

- జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా
- స్పందనలో 242 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారాన్ని వేగవంతచేయాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 242 అర్జీలను జిల్లా కలెక్టర్ శుక్లా, జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం, డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారికి లాగిన్ లో వచ్చిన ప్రతి అర్జీని విచారించి అర్జీదారుడు సంతప్తి చెందే స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. లేనిపక్షంలో మరల అవే అర్జీలు పునరావతం అయ్యేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

జిల్లా స్థాయి అధికారులు పరిష్కార సరళి పై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అప్రమ త్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి ఆన్లైన్లో నమోదు చేస్తూ అర్జీదారుని సంతప్తే లక్ష్యంగా పరిష్కార మార్గాలు చూపాలన్నారు. స్పందన కార్యక్రమానికి ప్రత్యేకంగా అమల్లోకి వచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమ అంశాలపై కూడా ప్రత్యేక దష్టి సారించాలని అధికారులు ఆదేశించారు. మండల స్థాయి కి సంబంధించిన అర్జీలు వచ్చిన సందర్భంలో మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యపై చర్చించి అర్జీదారులకు పరిష్కార మార్గాలు చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలపై జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారి పద్మశ్రీ రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి, జిల్లా రవాణా శాఖ అధికారి అశోక్ ప్రతాపరావు తదిత రులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే దిశ యాప్

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రవేశ పెట్టిన దిశ యాప్ మహిళలకు రక్షణ కవచంలా పని చేస్తుందని జిల్లా దిశ విభాగం డిఎస్పి సుంకర మురళీమోహన్ అన్నారు. స్థానిక కన్వెన్షన్ హాలులో ఆదిత్య కళాశాల విద్యార్థినిలతో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతీ మహిళకు దిశ యాప్ అవసరమని విద్యార్థినిల సెల్ ఫోన్లల్లో దిశ యాప్ నిక్షిప్తమై ఉండాలన్నారు. ఈ యాప్ ప్లే స్టోర్లో అందు బాటులో ఉంటుందన్నారు. డౌన్ లోడ్ చేసుకున్న తర్వాత పర్మిషన్స్ ఇచ్చి సేవ్ చేసుకోవాలన్నారు. యువతులు, విద్యార్థినిలు, మహిళలు ఆపద

అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

సమయంలో దీన్ని గుర్తుంచుకుని దిశ యాప్ కు సమాచారం ఇస్తే తక్షణమే మీరున్న చోటికే పోలీసులు వచ్చి రక్షించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఎస్పి టిఎస్ఆర్కె. ప్రసాద్, సిఐ శివ గణేష్, టౌన్ ఎస్ఐలు ఎం.అశోక్, కోన అప్పారావు పాల్గొన్నారు.

పూడికతీత పనులతో పంట నష్ట నివారణకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

రానున్న వర్షాకాలం లోపు రంగరాజుకోడు మీడియం డ్రెయిన్ పూడిక తీత పనులు పూర్తి చేసి వరదల సమయం లో ఉప్పలగుప్తం మండలం లో పంట నష్టాన్ని నివారించే చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ చర్యల లో భాగంగా రంగరాజుకోడు మీడియం డ్రైన్ పూడిక తీత పనులకు ఒఎన్జిసి సి ఎస్ ఆర్ నిధుల నుంచి రూ.94.60 లక్షలు మంజూరు చేశామన్నారు. రంగరాజుకోడు మీడియం డ్రెయిన్ పూడికతీత పనులు చాలా సంవత్సరాలుగా జరగకపోవడం వలన పూడిక ఎక్కువ అయ్యి వర్షాకాలంలో వరద ప్రవాహాన్ని ముందుకు తీసుకెళ్లలేక పక్కనే ఉన్న పొలాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. పొలాల్లో నీరు నిలవడంతో పంటలు దెబ్బతింటున్నాయి.ఈ వర్షాకాలంలోపు ఈ పూడిక సమస్య కి పరిష్కారం చూపాలని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ రాష్ట్రంలోని ఉన్నతాధికారులతో మాట్లాడి ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు మంజూరయ్యేలా చేశారన్నారు. ఈ పూడికతీత పని యొక్క ఆవశ్యకతను పరిగణనలోకి తీసుకుని ఒఎన్జిసి సిఎస్ఆర్ నిధుల ద్వారా గోదావరి మధ్య డెల్టాలో 0 కి.మీ నుంచి 6.20 కి.మీ వరకు రంగరాజుకోడు మీడియం డ్రెయిన్ పూడికతీత పనులు కోసం రూ.94.60 లక్షల మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. గతవారం రూ.14.15 లక్షల ఒఎన్జిసి సిఎస్ఆర్ నిధుల తో ప్రారంభించిన కూనవరం మోగ పూడిక తీత పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ పూడికతీతపనుల వల్ల ఉప్పలగుప్తం మండలంలో ఖరీఫ్ సీజన్లో దాదాపు 6000 ఎకరాల్లో వరి పంటను ముంపు బారి నుంచి కాపాడవచ్చు అని ఆయన పేర్కొన్నారు. రైతులకు నష్టం కలగకుండా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడినప్పటి నుంచి పెండింగ్లో ఉన్న పూడికతీత పనులు ఒక్కొక్కటి పూర్తి చేస్తున్నామన్నారు.

దళిత సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

వైసిపి ప్రభుత్వం రద్దు చేసి దళిత సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరించాలని దళిత బహుజన మహిళా శక్తి అధ్వర్యంలో సోమవారం జిల్లా కలక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం దళిత, గిరిజనులకు చట్ట ప్రకారం రావలసిన నిధులు పక్కదారి పట్టిస్తు దాదాపు రూ.48వేల కోట్లు నవరత్నాలకు తరలించామని చెప్పడం చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో దళితులకు రావలసిన అనేక దళితసంక్షేమ పథకాలను రద్దు చేసి దళిత'గిరిజనుల బ్రతుకుల్లో చీకటిని నింపిందనీ అన్నారు. దళితకాలనీల పరిస్థితి చాలా దయనీయమైన పరిస్థితిల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

సంక్షేమ వసతిగహాలు, అంగన్ వాడీ కేంద్రాలు చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ దళి,గిరిజన ప్రజా వ్యతిదేక విధానాలను నిరసిస్తూ వ్యతిరేకిస్తున్నామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తులసీ ముని, పద్మావతి, బీర మంగాదేవి, రొక్కాల నాగమణి, జల్లి మహాలక్ష్మి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి టెన్త్, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షలు

ప్రజాశక్తి-అమలాపురం

పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో సబ్జెక్టులు తప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 26వ తేదీ నుండి జూలై 4 వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడించారు. సోమవారం విద్యాశాఖ పరీక్షల నిర్వహణకు భాగస్వామ్యమైన శాఖల అధికారులతో ఓపెన్ స్కూల్ పరీక్షల సన్నద్ధతపై కలెక్టరేట్ సమావేశపు మందిరంలో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ మీడియట్లలో వివిధ సబ్జెక్టులో ఫెయిల్ అయిన విద్యార్థులు కొరకు మరో అవకాశంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహించి విద్యా సంవత్సరం కోల్పోకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో పదవ తరగతిలో వివిధ సబ్జెక్టులు తప్పిన విద్యార్థులు 224 మంది, ఇంటర్మీడియట్లో 590 మంది ఉన్నారని తెలిపారు. పదో తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణకు స్థానిక కొంకాపల్లి మున్సిపల్ హై స్కూల్ నందు, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షల కొరకు రెండు కేంద్రాలను, వీటిలో ఒకటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరూరు రెండవది రావులపాలెం బాయ్స్ హై స్కూల్ నందు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పరీక్షలు పారదర్శకంగా నిర్వహిం చేందుకు అధికారుల సమన్వయం తో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అదనపు డిఎంహెచ్ఒ సిహెచ్వి.భరతలక్ష్మి, ఆర్టిఒ అశోక్ ప్రతాప రావు, డిఎస్పి అంబికా ప్రసాద్ ట్రాన్స్కో, ఇఇ రవికుమార్ ఆర్టిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రలు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ఆరోగ్య మిత్రలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాలు అమలల్లో భాగంగా ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఆరోగ్య మిత్రగా అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం సేవా ఆరోగ్యమిత్ర పురస్కారం ఏప్రిల్ నెలకు గాను పి. అనంత సత్య భారతి చాణక్య హాస్పిటల్(రాయవరం) వారికి, మే నెలకు సంబంధించి ఎమ్వివి.సత్తెయ్య నాయుడు ఆకాశం హాస్పిటల్(అమలాపురం) వారికి పురస్కారాలు లభించాయన్నారు. సోమవారం కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతులమీదుగా ప్రశంసా పత్రం రూ.5 వేల నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి.రాధాకష్ణ (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్-ఆరోగ్యశ్రీ), కె.నవీన్ (డిస్ట్రిక్ట్ మేనేజర్-ఆరోగ్యశ్రీ), తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందజేస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ స్వామి శాశ్వత అన్నదాన ట్రస్ట్కు సికింద్రాబాద్కు చెందిన గోపరాజు శిరీష్ అలేఖ్య దంపతులు తమ కుమారుడు షణ్ముఖనాగ పుట్టినరోజున అన్నదానం జరిపించేందుకు రూ.10,232 విరాళం అంద జేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ జి.మాధవి సోమవారం తెలిపారు. వారికి ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

దాతకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

బాధ్యతలు స్వీకరిస్తున్న మోకా ప్రకాష్

అంబాజీపేట మండల విద్యాశాఖాధికారి-2 గా ప్రకాష్

ప్రజాశక్తి-అంబాజీపేట

మండల విద్యా శాఖాధికారి- 2 గా స్థానిక అంబాజీపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మోకా ప్రకాష్ సోమవారం బాణ్యత తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో కార్పొరేట్ స్థాయి విద్యనభ్యసించేందుకు మరింతగా కషి చేస్తానన్నారు. భాద్యతలు స్వీకరించిన ప్రకాష్ కు ఉపాణవ్యయులు, ఎంఆర్ సి సిబ్బంది, శుభాకాంక్షలు తెలిపారు.

ఉప్పలగుప్తం ఎంఇఒ-2గా సత్యకృష్ణ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండల విద్యాశాఖ అధికారి-2గా సత్తి సత్యకృష్ణ సోమ వారం బాధ్య తలు స్వీకరించారు. సత్య కృష్ణ కె.జగన్నాథ పురం జెడ్పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎంగా పనిచేస్తూ ఇక్కడకు విద్యాశాఖ అధికారిగా వచ్చారు.బాధ్యతలు చేపట్టిన సత్య కష్ణకు ఉపాధ్యాయ సంఘ నాయకులు సూదా రామారావు,చి క్కం మైనర్ బాబు,గుత్తుల సుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాస్, అత్తిలి సురేష్ బాబు, ఉపాధ్యాయులు, ఎంఆర్ సి సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందజేశారు.

సత్యకృష్ణ

కార్టూ'నిజం'



పాఠశాలల్లో జగనన్న ఆణిముత్యాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని పలు పాఠశాలల్లో సోమవారం జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం నిర్వహించారు. వివరాలు ఇవి..

రామచంద్రపురం పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు పేరుతో విద్యార్థులకు నగదు రూపంలో పారితోషకాలు అందిస్తుందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆయన సోమవారం హసన్ బాద గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు పి ఎస్ బి ఎస్ కే సుందరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టెన్త్లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పారితోషకాలు అంద జేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు మేర్నిడి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** సోమవారం శివల జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసి న జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. శివల సర్పంచ్ అనసూరి సాయిబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రోత్సాహక బహుమతులు విద్యార్థుల్లో మరింత ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని అన్నారు పాఠశాలల్లో 10 వ తరగతి విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కపాలాల్తో కలిసి బహుమతి ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కడలి వెంకటలక్ష్మి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు. **రాజోలు** శివకోడు గ్రామంలో అంబేద్కర్ గురుకులం పాఠశాల శివకోడు నందు సోమవారం నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్ హాజరయ్యారు. ఇంటర్మీడియట్ డిస్ట్రిక్ట్ లెవెల్ లో మొదటి స్థానం సాధించిన జాస్మిన్, ప్రమీల అభినందిచి సత్కరించారు. మరియు 10 వ తరగతి లో స్కూల్ లెవెల్లో మంచి మార్కులు సాధించిన రేవతి, శ్రీఅక్ష, సాహిత, జీవనశ్రీ అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కూనపరెడ్డి రాంబాబు, శివకోడు ఎంపిటిసి సభ్యులు బి.కష్ణ రావు, వైసిపి ఎస్ సి సెల్ చింత ప్రసాద్, పితాని నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.**మండపేట** జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కేశవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పురస్కారాలను వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ వుండమట్ల వాసులు అందజేశారు.

శివల జెడ్పిహెచ్ స్కూల్ల ప్రోత్సాహకాలు అందజేస్తున్న సర్పంచ్ సాయిబాబు



హసన్బాదలోజరిగిన ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బోస్

శివకోడులో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం

'జగనన్న పాల వెల్లువ' పై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలం లోని ఒదురు గ్రామం లో ఏర్పాటు చేసిన జగనన్న పాల వెల్లువ అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని పాల్గొని మాట్లాడుతూ త్వరలో ప్రారంభ మవుతున్న అమూల్ పాల డైరీ ని పాడి రైతు లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ప్రతి గ్రామం లో అమూల్ పాల డెయిరీ ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు. పాలు పోసే రైతులకు లీటరుకు మరో రూ.ఐదు అదనంగా చెల్లిస్తారని తెలియజేశారు,. గ్రామం లోని పాడి రైతులంతా సంఘం గా ఏర్పడి ప్రెసిడెంట్, కార్యదర్శులను నియమించుకోవాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎడి ఒ.రామకష్ణ, ఇన్చార్జ్ ఎంపిడిఒ సలట్ రాజు, వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు జ్ఞానలక్ష్మి, సొసైటీ ఛైర్మన్, పశువైద్యులు పాడి రైతులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** మండలంలోని పేరవరం గ్రామంలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమం సోమవారం సర్పంచ్. విజయ భారతి అధ్యక్షతన జరిగింది. ఎంపిపి కుండ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి మహిళా పాడి రైతుల మొబైల్ ఫోన్ లకు మరియు వాలంటీర్లకు మెస్సేజ్ వెళుతుందని, వాలంటీర్లు అందరు వారికి కేటాయించ బడిన మహిళా పాడి రైతులను సదరు మీటింగ్ కి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపిడిఒ నాతి బుజ్జి మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువలో భాగముగా పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండే గ్రామాలలో మహిళా డెయిరీ సహకార సంఘాలను ఏర్పాటు చేస్తారన్నారు. మహిళలకు పాల ఉత్పత్తుల ద్వారా గిట్టుబాటు ధర రావటానికి మహిళా పాడి రైతుల నుండి వారిలో 12 మందిని ప్రమోటర్స్ గా ఎన్ను కుంటారని అన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు, కోదండ రామ చౌదరి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను జిల్లాలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగానిర్వహించారు.

అమలాపురం కొంకాపల్లి మనోవికాస కేంద్రంలో అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఇంచార్జ్ అయితా బత్తుల సుభాషిని ఆధ్వర్యంలో పిల్లలకు కేసులు, పళ్ళు, బిస్కెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, అడ్వకేట్ బాబి, పిసిసి డెలిగేట్స్ ముషిణి రామకష్ణ, ధోనిబాటి విజయలక్ష్మి, దామిశెట్టి జయ, తోపెల్ల సుబ్రహ్మణ్యం, పోలిశెట్టి హరిబాబు, ఆకుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పి హెచ్ సి ఆవరణలో సోమవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీల హాస్పటల్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు పాలు బ్రెడ్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, మహమ్మద్ హరీఫ్, మాచవరపు శ్రీమన్నారాయణ, మలపర్తి మోహన్ రావు, మహమ్మద్ ఇస్మాయిల్, కొల్లి సరోజిని పాల్గొన్నారు.**మండపేట** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ 53వ పుట్టినరోజు వేడుక స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం స్థానిక మయూరి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొడవళ్ళ వెంకట సుబ్బారావు, మగ్గం జాకబ్ రాజు, పిల్లి అప్పన్న, కొండ దుర్గారావు, ఉచ్చు బావి వల్లభదాసు చిన్న, తదితరులు పాల్గొన్నారు.

కొంకాపల్లిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తీర గ్రామాల అభివృద్ధికి చర్యలు

మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తీర గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు.తీర గ్రామమైన ఎస్.కొత్తపల్లిలో సోమవారం పలు అభివద్ధి పనులను మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. గ్రామంలో పంట కాలువపై రూ.10 లక్షలతో నిర్మించిన వంతెన, రూ.45 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనం, సచివాలయ భవనంపై రూ.25 లక్షలతో నిర్మించిన అదనపు గదులు,రూ.34 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు,రూ.25 లక్షలతో నిర్మించిన సంప్ లను మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ కుంచే చిట్టికుమారి, జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, మంత్రి విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్ర రావు, సొసైటీ అధ్యక్షుడు నడింపల్లి వాసురాజు తదితరులు పాల్గొన్నారు.

వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్

కార్టూనిస్ట్ రాముకి సత్కారం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వ్యంగ్య చిత్రకారునిగా ప్రతిభను కనబరుస్తూ, రాష్ట్ర స్థాయిలో అనేక బహుమతులు అందుకున్న మాడా రాము ని ఆయన స్వగ్రామం బండారులంకలో సోమవారం సత్కరించారు. ఆదివారం జగ్గన్న పేట చౌడేశ్వరి సేవా సమితి ఆత్మీయుల ఆధ్వర్యంలో కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యస్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థాన మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, మానెం కమలేశ్వర రావు, వట్టం గణేష్, పిచ్చిక శ్యామ్, బళ్ళ వెంకటేశ్వర రావు, యక్కల మెహర్, ఉప్పుగంటి భాస్కర రావు,అరిగెల బలరామమూర్తి, బళ్ళ వివేకానంద,కాలెపు నాగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని జడ్.మేడపాడు గ్రామ మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల్లో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి మార్చేది విద్య అని, నాడు నేడు కార్యక్రమంతో పాఠశాలలను కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివద్ధి, విద్యార్థుల ఆరోగ్యం కోసం పోషక విలువలతో కూడిన ఆహారం, అమ్మ ఒడి, జగనన్న ఆణిముత్యాలు వంటి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డి రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థినికి కిట్ అందజేస్తున్న చంద్రశేఖర్

వికలాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-అంబాజీపేట

వికలాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందనిపి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. వయోవృద్ధుల సేవా సంస్థ ఆధ్వర్యంలో అంబాజీపేటలో మార్కెట్ యార్డ్ లో సోమవారం పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి, మామిడికుదురు, మండలాలకు చెందిన పది మంది వికలాంగులకు రూ.9.60 లక్షల విలువైన మూడు చక్రాల మోటారు వాహనాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగులు విద్యాభివద్ధితో పాటు వ్యాపారంలో రాణించాలనే సంకల్పంతో ప్రభుత్వం మూడు చక్రాల వాహనాలు అందించిందని అన్నారు. సమాజంలో వారి పట్ల వైసిపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వర రావు, జెడ్పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి లక్ష్మీపతి, ఎఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, వైస్ ఎంపిపి నాగరాజు, ఎంపిటిసి సమాఖ్య ప్రశాంత్, వాసంశెట్టి చినబాబు, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

మూడు చక్రాల వాహనాలుఅందజేస్తున్న దృశ్యం

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం జాతీయ రహదారి 216పై సుంకట రేవు వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మతి చెందారు. కోరంగి పోలీసుల సమాచారం మేరకు కాకినాడ నుంచి యానాం వెళుతున్న ప్రభుత్వ అంబులెన్స్‌ను యానాం నుంచి కాకినాడ బైకుపై వెళుతున్న ఇద్దరు సుంకట రేవు వద్ద ఢీకొన్నారు. అదే అంబులెన్స్‌లో వారిని యానాం ఆసుపత్రికి తరలించారు. ఘటనలో బలమైన గాయాలు కావడంతో నల్లి బాలకష్ణ (20) చింత అరుణ్ బోస్(23) అప్పటికే మృతి చెందారు. వారిద్దరూ రాజోలు మండలం పొన్నమండకు చెందిన యువకులని, వారి వాహనంలో లభించిన ఆధారాలు ప్రకారం బంధువులకు సమాచారం ఇచ్చామని పోలీసులు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలోని వాడపేటలో ఈ నెల 13న జరిగిన చోరీ కేసులో నిందితుని అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ కె.మంగాదేవి తెలిపారు. పల్లి రామకష్ణ ఇంటిలో ప్రవేశించి బీరువా తలుపులు బద్దలు కొట్టి బంగారు ఆభరణాలు, రూ.80,000 వేలు అపహరించారు. దీనిపై నిందితుడు చికోటి కామేశ్వరరావుని అదుపులోనికి తీసుకుని విచారించారు. అతడి వద్ద చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. అతడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు.

బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216పై జైభీమ్ పేట వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోరంగి పంచాయతీ సీతారాంపురం నుంచి పల్లంకుర్రు వెళుతున్న భీమారావు యానాం నుంచి పగడాలపేట వెళ్తున్న రవి, ప్రసాద్ బైకులు జై భీమ్ పేట కూడలిలో ఆదివారం అర్ధరాత్రి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో భీమారావు, రవి, ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని స్థానికులు హైవే పోలీసుల సాయంతో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం, గండేపల్లి

పెద్దాపురం ఎస్ఇబి స్టేషన్ పరిధిలో సోమవారం ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వై.నాగేంద్ర కృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. దీనికి సంబంధించి ఒక వ్యక్తి పై కేసు నమోదు చేశామన్నారు.

గండేపల్లి మండలం బొర్రంపాలెం శివారు పుష్కరకాలువ గట్టుపై నాటుసారా స్థావరంపై ఎస్ఐ వై.గణేష్ కుమార్ తన సిబ్బందితో దాడి చేశారు. బొర్రంపాలెం గ్రామానికి చెందిన కేతా వీరబాబును అరెస్టు చేసి అతని వద్ద నుండి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.

గూడ్స్ వ్యాగన్‌లో పొగలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విశాఖపట్నం నుంచి విజయవాడ వెళుతున్న గూడ్స్ రైలు వ్యాగన్‌లో మంటలు రావడంతో సామర్లకోట రైల్వే స్టేషన్లో ఆపి మంటలను ఆర్పే చర్యలు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం సంభవించిన ఈ ప్రమాదంలో సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ దగ్గరుండి రైల్వే శాఖ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. గూడ్స్ రైలు 16వ వ్యాగన్‌లో పొగలు, మంటలు రావడాన్ని పిఠాపురం స్టేషన్ మాస్టర్ నాగబాబు గమనించారు. పిఠాపురం స్టేషన్లో హాల్టు లేని కారణంగా ఆ విషయాన్ని సామర్లకోట స్టేషన్ మాస్టర్ రమేష్‌కు సమాచారం అందించి అప్రమత్తం చేశారు. దీంతో గూడ్స్ రైలు సామర్లకోట చేరుకోగా డ్రైవర్‌ను అధికారులు అప్రమత్తం చేసి స్థానిక గూడ్స్ యార్డులో లూప్ లైనులోకి మళ్లించారు. అనంతరం స్థానిక స్టేషన్ మేనేజర్ రమేష్ పెద్దాపురం అగ్నిమాపక సిబ్బందిని రప్పించి బొగ్గు వ్యాగన్‌లో ఏర్పడిన మంటలను అదుపు చేశారు. మిగిలిన వ్యాగన్లను సైతం వారు పరిశీలించి ఏలాంటి ప్రమాదం తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అనంతరం రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించి గూడ్స్ రైలును పంపించారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖల అధికారులు, ఇంజనీరింగు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొని సేవలనందించారు.

పశువుల పాక, గడ్డివాము దగ్ధం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని వెదురుమూడిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పశువుల పాక, గడ్డివాము దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో గ్రామంలోని కౌలు రైతు నక్కా సింహాచలానికి చెందిన పశువుల పాక, నీటి ఇంజన్, సుమారు 10 ఎకరాల గడ్డివాము అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదానికి కారణాలు తెలియ రాలేదు. సమాచారం అందుకున్న మండపేట ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఆస్తి నష్టం సుమారు రూ.4 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కక్ష పూరితంగా పలువురు ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చునని బాధితుడు సింహాచలం తెలిపారు. దీనిపై అంగర పోలీసులకు ఫిర్యాదు చేసానన్నారు.

తిరుమలాయపాలెం ఘటనకు కారకులను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

గోకవరం మండలం తిరుమలాయ పాలెం గ్రామంలో దళిత మహిళలపై దాడికి కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని, తొలగించిన అంబేద్కర్ విగ్రహం ప్రభుత్వం తిరిగి యథాస్థానం లో పెట్టాలని విసికె పార్టీ దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఘటన ను ఖండిస్తూ డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఆ కార్యక్రమంలో విసికే పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ, దళిత నాయకులు, గెద్దాడ బుద్ధ రాజ్, ముత్తాబత్తుల రమణ, నాగవరపు అన్నవరం, మెండి డేవిడ్ అంబేద్కర్, పోలమూరి సందీప్ తదితరులు పాల్గున్నారు.

ఉపాధి బకాయిలు తక్షణం విడుదల చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

మండల పరిధిలో ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలందరికీ వేతనాల బకాయిల వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కాండ్రకోట, మర్లావ గ్రామాల్లో ఉపాధి కూలీలతో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే పనిలో ఉన్నాయన్నారు. ఏడాదిలో 200 రోజులు కూలీలకు పని కల్పించవలసిన ఉపాధి హామీ పథకంలో 50 రోజులు కూడా పనులు కల్పించకపోవడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు వెంటనే డబ్బులు ఇవాల్సింది పోయి ఐదు వారాలుగా వారికి వేతనాలు ఇవ్వటం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు పని దినాలు పెంచడంతోపాటు పనిచేసిన ఉపాధి కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు నీలపాల సూరిబాబు, ప్రత్తిపాటి సత్యనారాయణ, కోరా రాజు, చీకట్ల మోషే తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, నైపుణ్యం విజయాలకు సోపానం

ప్రజాశక్తి - పెద్దాపురం

క్రమశిక్షణ, నైపుణ్యం పెంపొందించుకుంటూ కరాటేలో మరిన్ని విజయాలు సాధించాలని ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు విద్యార్థులకు సూచించారు. సమ్మర్ క్యాంపు కరాటేలో శిక్షణ పొంది విశాఖపట్నం కరాటే నేషనల్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు, శిక్షణ ఇచ్చిన దుంగల పూజితా సూర్యశ్రీని సోమవారం యాసలపు సూర్యారావు భవనంలో అభినందించారు. బుద్దా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వీర్రాజు మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. విద్యార్థి దశ నుంచీ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం సిద్ధిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఆయన సమ్మర్ క్యాంపులో 35 రోజులపాటు కరాటేలో శిక్షణ ఇచ్చి నేషనల్ పోటీల్లో పతకాలు సాధించే విధంగా తీర్చిదిద్దిన కరాటే టీచర్ పూజితా సూర్యశ్రీని ఆయన అభినందించారు. మన పెద్దాపురం ఫేస్బుక్ అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు కరాటేలో మరిన్ని విజయాలు సాధించి పెద్దాపురం పట్టణానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ సభలో జెవివి రాష్ట్ర నాయకులు బి.అనంతరావు, పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ, దారపురెడ్డి కష్ణ, రొంగల వీర్రాజు, కరాటే టీచర్ పూజితా సూర్యశ్రీ ప్రసంగించారు. ఈ సభలో మంజుల, జ్యోత్స్న, సూరజ్, కూనిరెడ్డి రవికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాపట్ల ఘటన దోషులను శిక్షించాలని ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

పదవ తరగతి విద్యార్థిని సజీవ దహనం చేసిన కేసులో దోషులను వెంటనే శిక్షించాలని టిడిపి నాయకులు సంతపేట సెంటర్‌లో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) మాట్లాడారు. బాపట్ల జిల్లాలో విద్యార్థి ఉప్పాల అమరనాథ్ గౌడ్‌ను వైసిపికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అతని మిత్రులు పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీల్లో పోస్టర్లు అంటించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెసంగి ఈశ్వరరావు, పులపకూర అప్పారావు, కోరుకొండ అప్పారావు, కాట్రు వీరపండు, వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, చక్రవర్తి, వరదరాజు, కుడిపూడి రామకష్ణ, పిల్లి సత్తిబాబు, జక్కల ప్రసాద్, మోర్త భైరవమూర్తి, చంద్రాల బుజ్జి, మేడిశెట్టి సత్తిబాబు, దున్నా మురళి, వాసంశెట్టి శ్రీనివాస్, కొప్పిశెట్టి చంటి తదితరులు పాల్గొన్నారు.

సిసిఆర్‌సి కార్డుకు రెవెన్యూ అధికారిని సంప్రదించాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఖరీఫ్ పంట వేసే ప్రతి కౌలు రైతుకు కౌలు రైతు కార్డ్ ను మీ గ్రామ రెవెన్యూ అధికారి ని సంప్రదించి తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.ప్రవీణ్ సూచించారు. కౌలు రైతు కార్డ్ ను కౌలు రైతు కు ఇచ్చే విధముగా భూ యజమానులు సహకరించాలన్నారు. దీనివల్ల కౌలు రైతు తమ ధాన్యం ని మద్దతు ధరకే అమ్ముకోగల్గుతారని, భూ యజమానికి మరియు కౌలు రైతు కు కూడా రైతుభరోసా వర్తిస్తుందని తెలిపారు. అంతే కాకుండా భూ యజమాని భూమికి గాని, యాజమానికి గాని సంబంధం లేకుండా కార్డ్ ఉన్నకౌలు రైతుకు వచ్చే రబీ సీజన్ నుండి ఎకరాకు రూ.25,000 నుంచి 4 ఎకరాల వరకు రూ.1,00,000 రుణం (సొంత లోన్)ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి కౌలు రైతులు తమ యజమానులకు వివరించి (సి సి ఆర్ సి) కౌలు కార్డులు పొందాలని తెలియజేసారు. దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని అయన కోరారు.

అంబాజీపేట ఎంపిడిఒగా సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి-అంబాజీపేట

బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణమూర్తి

అంబాజీపేట ఎంపిడిఒగా కె.సత్యనారాయణమూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రత్తిపాడులో సూపరింటెండెంట్‌గా పని చేస్తూ మండపేట ఎంపిడిఒగా బాధ్యతలు తీసుకుని డిప్యూటేషన్ పై అంబాజీపేట ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డిఒ బి.మమత, సీనియర్ అసిస్టెంట్ వీరేశ్వరరావు, జి. ఎస్.ఆదిత్య, టైపిస్ట్ ఎమ్.బాలా మణి, కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది ఆయనను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి ,ఎంపిటిసిలు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

గోరుముద్దలో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

ప్రజాశక్తి-మండపేట

జగనన్న గోరుముద్దను పరిశీలిస్తున్న రాణి

ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. స్థానిక 20వ వార్డు వైయస్ఆర్ కాలనీలోని ఎస్ఎస్‌వివి.స్కూల్లో జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. అదే వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.13.90 లక్షలతో సిసి రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని పరిశీలించి పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్, చెప్పులు తదితర వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కౌన్సిల్ సభ్యులు చిట్టూరి సతీష్, కొవ్వాడ బేబీ అప్పనబాబు, శెట్టి కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ టి రామ్ కుమార్, వైసిపి పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఫీజులు దోపిడీ అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ అరికట్టాలని పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డిఒ సింధుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పిడిఎస్‌యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధా మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. జూన్ 1 నుండి ప్రభుత్వ కాలేజీలు, 12 నుండి పాఠశాలలు తెరిచి వారం రోజులు కావస్తోందని. పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక, పాఠ్యపుస్తకాలు పూర్తిగా రాక, అర్హత ఉండి అమ్మ ఒడి,విద్యాదీవెన,వసతి దీవెన రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో అనేక రకాల ఫీజులు వసూలు చేసి చట్ట విరుద్ధంగా విద్యార్థులు తల్లిదండ్రులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి కృష్ణ, ఎం.రాజు, దుర్గారావు పాల్గొన్నారు.

'శ్రీ నేస్తం' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రాజోలు

శ్రీ నేస్తం సేవా సమితి సేవలు అభినందనీయమని రాష్ట్ర నెడ్ కాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ అన్నారు.సోమవారం మలికిపురం మండలం గుడిమల్లంక గ్రామం టి సా వరంలో అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతున్న కడలి లక్ష్మీప్రసన్నకు శ్రీ నేస్తం సేవా సమితి సమకూర్చిన 30 వేల ఆర్థిక సహాయాన్ని లక్ష్మి ప్రసన్న తండ్రీ రాంబాబుకి రాష్ట్ర నెడ్ కాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ అందజేశారు. ఎంపీటీసీ అంజలి, మాజీ ఏఎంసీ చైర్మన్ చెల్లించి అబ్బులు, మాజీ ఎంపీటీసీ కడలి బుల్ రెడ్డి, శ్రీ నేస్తం సేవా సమితి సభ్యులు దొంగ లక్ష్మీ నరసింహ స్వామి, బొక్క బాలకృష్ణ, గుత్తుల వాసు, పెచ్చెట్టి శ్రీను, చెల్లింగి సత్యప్రసాద్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రలకు పురస్కారాల అందజేత

ప్రజాశక్తి-కాకినాడ

ఉత్తమ సేవలందించిన ఆరోగ్యమిత్రలలకు కలెక్టర్ కృతికా శుక్లా సోమవారం ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాలు అందజేశారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాలు అమలులో భాగంగా నిరంతరం వైద్యం కోసం వచ్చే ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు అందించిన సేవలకుగాను రాష్ట్ర ప్రభుత్వం సేవా ఆరోగ్యమిత్ర పురస్కారం ఏర్పాటు చేసింది. ఏప్రిల్ నెలకు గాను కొప్పిశెట్టి బుజ్జి (జిజిహెచ్ కాకినాడ), మే నెలకు గాను గీసాల శ్రీను (రాఘవ హాస్పిటల్-కాకినాడ)కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రాధాకష్ణ (డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్-ఆరోగ్యశ్రీ), కె.నవీన్ (డిస్ట్రిక్ట్ మేనేజర్-ఆరోగ్యశ్రీ,) టీమ్ లీడర్ రాయుడు బుల్లబ్బాయి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కోటనందూరు

తుని పట్టణంలో 28వ వార్డులో రెండు సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం తుని మున్సిపాలిటీ చైర్మన్ ఏలూరు సుధా రాణి శంకుస్థాపన చేశారు. రోడ్డు అధ్వానంగా ఉందని కౌన్సిలర్ చింతకాయల భారతికి స్థానికులు తెలపడంతో ఈ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ ఏలూరి సుధారాణి దష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా సహకారంతో రూ.10 లక్షల నిధులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో తుని మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్ రాజు, కో ఆప్షన్ సభ్యుడు ఏలూరు బాలు, వైస్ చైర్మన్ పామర్తి మహేష్, అనిశెట్టి సూరిచక్రరెడ్డి, చింతకాయల ప్రసాద్ పాల్గొన్నారు.

ఆనూరులో గడపగడపకూ..

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆనూరులో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించారు. హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ సిఎం వైఎస్.జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, గోపు మురళి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గండేపల్లి

యల్లమెల్లికి చెందిన టిడిపి సీనియర్ నేత పెనుమర్తి వెంకట్రావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు భాస్కరరావు సోమవారం అన్నదానం నిర్వహించారు. జగ్గంపేట ఎన్‌టిఆర్ స్మారక మందిరం వద్ద పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పలరాజు, జగ్గంపేట, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే ఎన్‌టిఆర్ ఆశయం అన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చడంలో భాగంగా చంద్రబాబు అన్న క్యాంటీన్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, పాలకుర్తి ఆదినారాయణ, కోడూరి రమేష్, కొండ్రోతు శ్రీను నాగిరెడ్డి అనిల్, సుంకవిల్లి పల్లారావు, బొట్ల సూర్యనారాయణ, పెనుమర్తి వీర్రాజు పాల్గొన్నారు.

28 న కోటిపల్లి రేవుకు వేలం

ప్రజాశక్తి-రామచంద్రపురం

గత రెండు నెలలుగా వాయిదా పడిన కోటిపల్లి రేవుకు ఈ నెల 28 న బహిరంగ వేలం నిర్వహిస్తామని మండల పరిషత్ అధికారి ఎన్.శ్రీనివాస్ రావు ఒక ప్రకటన లో తెలిపారు. దీనికి కనిష్ట ధరగా రూ.68.12 లక్షలు నిర్ణయించారన్నారు. టెండరు కొరకు ధరఖాస్తులను ఈ నెల 26 నుంచి 27 వరకూ మండల పరిషత్ కార్యాలయం వద్ద తీసుకోవచ్చుని, దరఖాస్తు దారుడు ధరావత్తు రూ.13,62,460 లు చెల్లించాలన్నారు. సీల్డ్ టెండర్ లు ఈనెల 28 మధ్యాహ్నం 12 గంటల వరకు తెరవబడతా యన్నారు. 28 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆయన వివరించారు. వివరాల కోసం మండల పరిషత్ కార్యాల యంలో సంప్రదించాలన్నారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఉపాధి సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఉపాధి హామీ పథకంలో వేతనదారుల సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఒ అనుపమకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడారు. ఉపాధిలో పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, పేస్లిప్స్ ఇప్పించాలని, ప్రతి శుక్రవారం వేతనదారుల సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు మినిట్స్ బుక్‌లో నోట్ చేయాలని, ఉపాధి హామీ వేతనదారులకు ఐడెంటిటీ కార్డులు, ప్రింటింగ్ జాబు కార్డులను ఇవ్వాలని కోరారు. ఆయన వెంట సంఘం నాయకులు దుప్పి అదష్ట దీపుడు , మందనక్క తణుకు రాజు ఉన్నారు.

హెచ్‌సి టైసన్‌కు రెండు గోల్డ్ మెడల్స్

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి హెడ్ కానిస్టేబుల్ జిఎస్ఎన్ మూర్తి (టైసన్) 110 కేజీల పవర్ లిఫ్టింగ్ ప్రతిభ కనబరిచి రెండు గోల్డ్ మెడల్స్ సాధించడంతో పోలీసు ఉన్నతాధికారులు ఆయనను అభినందించారు. మలికిపురంలో నిర్వహించిన పోటీల్లో ఆయన ఈ మెడల్స్ సాధించారు. ఆయనను సిఐ సూర్య అప్పారావు, ఎస్ఐలు వై.గణేష్ కుమార్, సుధాకర్, రఘునాథరావు అభినందించారు

ఘనంగా మరిడమ్మ జాతర

ప్రజాశక్తి - పెద్దాపురం

37 రోజులపాటు జరిగే పెద్దాపురం మరిడమ్మ జాతర సందర్భంగా స్థానిక చేపల వీధి శెట్టిగపేట ప్రజలు అమ్మవారి సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంబరం ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్ కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు విడదాసరి రాజా, ఆరేళ్ల వీరరాఘవ, సిమ్మ సూర్యావతి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరంలో విద్యుత్ దీపాలంకరణ మధ్య ఏర్పాటు చేసిన బండ్ల వేషాలు ప్రజలను, విశేషంగా ఆకట్టుకున్నాయి.

యానాం వార్తలు

లెజిస్లేటర్స్ కాన్ఫరెన్స్‌లో ఎంఎల్ఎ గొల్లపల్లి

ప్రజాశక్తి -యానాం

మహారాష్ట్ర రాజధాని ముంబైలో జరుగుతున్న నేషనల్ లెజిస్లేటర్స్ కాన్ఫరెన్స్‌లో యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 2,500 మంది ఎంఎల్ఎలు, ఆయా అసెంబ్లీల స్పీకర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మూడు రోజుల పాటు సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశంలో సామాజిక అభివద్ధికి ప్రధానంగా 10 అంశాలపై సాంకేతికత, ఆర్థికాభివద్ధి దిశగా అధికారులు, శాసనసభ్యుల పాత్ర తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గొల్లపల్లి మాట్లాడుతూ దేశంలో సామాజిక అసమానతలు రూపు మాపడంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

సత్యనారాయణను సత్కరిస్తున్న నాయకులు

యానాంలో జనసేన నేత బొలిశెట్టి పర్యటన

ప్రజాశక్తి - యానాం

జనసేన ప్రధానకార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ సోమవారం యానాంలో పర్యటించారు. మంగళవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యానాం బైపాస్ మీదుగా ముమ్మిడివరం వెళ్ళనున్నారు. ఈ మేరకు యానాం బైపాస్‌లో సెంటర్లో ప్రజలకు అభివాదం చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లలో భాగంగా బొలిశెట్టి సత్యనారాయణ యానాం వచ్చారు. ఆయనకు యానాం పవన్ కళ్యాణ్ అభిమానులు చింతా శివ ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంచాల జిమ్మీ, గుద్దటి జిమ్మీ, సలాది రాజా, బాబి, బంగారం, అజయ్, స్వామి, వెంకటేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో నూతన ఒరవడి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో నూతన ఒరవడి తెచ్చే విధంగా రైతులకు లబ్ధి చేకూర్చడంలో ముఖ్యమంత్రి ఎనలేని కషి చేస్తున్నారన్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. భీమనపల్లి లో మంత్రి విశ్వరూప్,జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ రైతులకు ఆర్ బి కె ల ద్వారా నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు అందించడంతోపాటు వైఎస్ఆర్ యంత్ర పరికరాలు అందించడం ద్వారా రైతుల్లో విశ్వాసం పెంపొందే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ నేరుగా వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని మంత్రి విశ్వరూప్ తెలిపారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ తాను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి వరి నాట్ల సమయంలో రైతులతో కలిసి పొలాల్లో వరి విత్తనాలు చల్లడం (నారుమడులు వేయడం) ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా లు రైతు యాళ్ల దుర్గారావు పొలంలో సంపద(ఎంపి 9558)రకం వరి విత్తనాలను పంట పొలాల్లో వెదజల్లారు. కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యుడు దేశంశెట్టి నాగరత్నకుమారి, రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి బాబి, డాక్టర్ వై ఎస్ ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను,సొసైటీ చైర్మన్ శిరంగు సత్తిరాజు, పాల్గొన్నారు.

బాధితునికి గుడ్ సీడ్ సాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

నిత్యావసరాల సరుకులు అందిస్తున్న సభ్యులు

ప్రమాదంలో కాళ్లు విరిగి గాయపడి చికిత్స పొందు తున్న బాధితునికి సోమవారం అమలా పురం నియోజక వర్గ వైసిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణా రావు నిత్యావసర సరుకులు అందజేశారు. చల్లపల్లి పంచాయతీ చింతలచెరువుకు చెందిన సవరపు ఏడుకొండలు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధిత కుటుంబం ఇబ్బందులు పడుతున్నందున నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. కార్యక్రమంలో బుంగా నూకారావు, నాగవరపు నాగేంద్ర, జనిపెల్ల శ్రీను, బూసి అర్జన్న,కుంచే నరేష్, సత్తిబాబు, సవరపు మేరి, సత్యవతి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

నేను, నిడదవోలు వీర వెంకట శ్రీనివాసు, తండ్రి: సత్యనారాయణ, డోర్ నెం: 4-2, తాడిపర్రు, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, అను నా పేరున ఉన్న పాస్‌పోర్ట్ నం. **B5616382**రు గలది ఒరిజినల్ తాడిపర్రు నుండి ఉండ్రాజవరం వచ్చుచుండగా దారిలో పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

నిడదవోలు వీర వెంకట శ్రీనివాసు
తండ్రి: సత్యనారాయణ, డో.నెం:4-2,
తాడిపర్రు , ఉండ్రాజవరం మండలం,
తూర్పు గోదావరి జిల్లా.
సెల్: 98489 93993

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE -cum- M.A.C.T. AT SRIKAKULAM.
I.A.155/2023 in M.V.O.P. 187/2022.

Between: Smt.Kadiyala Gowri Devi & 2 others --Petitioners.
And: Tangella Jiyyanna & 2 others --Respondents.

To,
R-2. Pynda Sri Rama Krishna Sreshty, S/o Venkata Rama Mohana Rao, Aged 47 years, Owner of Lorry bearing No.AP-05-TC-5139, R/o Door No.4-11-2/18, Ashok Nagar, Kakinada, East Godavari District.

NOTICE

That the above named Petitioners has filed the above M.V.O.P. for claiming compensation under M.V. Act, against you and 2 others and the same is posted to **04-07- 2023** for your appearance before the Honourable Court. Therefore you are hereby directed to appear before the Honourable Court on **04-07-2023 at 10-30 A.M.**, either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

(By order of the Honourable Court)

K.SESHAGIRI RAO
Advocate, Srikakulam,
Mobile: 9542637477.